REGD: NO. H 18 విడి ప్రతి 0-20 పై. 12-2-65 శుక్రవారం

# జమీన్ రైతు

సంస్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడు

సంపుటి 37 ] సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి [ సంచిక 6

## సుబ్రహ్మణ్యం రాజీనామా

హిందీని అధికారభాషగా ప్రవేశపెట్టుటలో వచ్చిన విభేదాలమూలంగా కేంద్ర ఆహారమంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం రాజీనామా యిచ్చారు. మద్రాసీయులైన మరొక కేంద్రమంత్రి శ్రీ ఒ. వి. అలగేశన్ కూడా తన మంత్రి పదవికి రాజీనామా చేశారట.

మద్రాసు రాష్ట్రం యావత్తు హిందీ వ్యతిరేకాందోళనతో అల్లకల్లోలంగా వుంది. ప్రతిచోట విద్యార్థులు-ప్రభుత్వంమధ్య సంకులసమరం సాగుతున్నదా అనిపిస్తుంది. ఆస్తినష్టం, ప్రాణనష్టం మితిమీరి పోయింది. రాజాజీ, అన్నాదొరై విజ్ఞప్తులుకూడా విద్యార్థుల చెవికెక్క లేదు. కేంద్రం యింకా మీనమేషాలు లెక్కిస్తూ కూర్చుంటే, తమిళనాడు రుద్రభూమికాక తప్పేటులేదు.

## హైదరాబాదు లేఖ

రూ. 40,000 లు వెచ్చింపబడిన

# రాజధాని సాంస్కృతిక సభ సాధించిందేమిటి?

(మా హైదరాబాదు విలేఖరి)

గతవారంలో రాజధానిలో జరిగిన అఖిలభారత సాంస్కృతిక మహాసభను సాంస్కృతికసంస్థల సమస్యల మహాసభ అని నిర్వాహకులు వర్ణించివుంటే వాస్తవంగావుండేది.

ఈ మహాసభకు విచ్చేసిన వారంతా ప్రభుత్వోద్యోగులో, అధికారులో, ఆయా రాష్ట్రాలకూ కేంద్రానికీ చెందిన అకాడమీల అధ్యక్షకార్యదర్శులో, ఇతర ఉద్యోగులో. వీరిలో కొందరు రచయితలు, పండితులూ అపోయారు.

ఇలాంటిసభ ఇదేప్రథమంగా, ఒక రాష్ట్రప్రభుత్వం చొరవపైన జరగడం. బహుశా అందుకేనేమో ఇలాంటి సభలో ఏమిచర్చించేయాలి, ఏవిషయాలపరిశీలన చేయాలనేది మొదటినుంచీ అస్పష్టంగా వుంటూవచ్చింది. ఈ అస్పష్టత డాక్టర్ నారాయణమీనన్, కృష్ణకృపలాని తదితర ప్రముఖ ఆహూతుల్లోకూడా కనిపించింది. వివిధ సాంస్కృతిక సంస్థలకూ లేదా అలాంటి వ్యవహారాలతో సంబంధమున్నవారు వచ్చారు కనుక తమకు సంబంధించిన సమస్యలగురించి చర్చించుకొనడం ప్రారంభించారు. కేంద్రసాహిత్య ఎకాడమీనుంచి వచ్చినవారు తమ ప్రచురణలు అమ్ముడుపోవడంలేదని; వాటినిద్రిక యించడంలో రాష్ట్ర ఎకాడమీలు కాని, ప్రభుత్వాలుకానిఏమైనాసహాయంచేస్తాయా అని అడిగారు. మొదటిరోజున, సాంస్కృతిక రంగంలో కేంద్రప్రభుత్వం చేస్తున్న కృషినిగురించికేంద్ర సాంస్కృతిక వ్యవహారాల ఉపమంత్రి శ్రీ హుమాయిన్‌కబీర్ వివరిస్తే, ఆంధ్రప్రదేశ ప్రభుత్వం ఏంచేసిందో ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డిగారు వివరించారు. వీరిద్దరికీమించి, ఒక సుదీర్ఘమైన ప్రసంగాన్ని చదువుతూ అసలు సంస్కృతిఅంటే ఏమిటో, ప్రాచీనకాలంనుండి, ఆధునికయుగంవరకు సంస్కృతినిగురించిన అభిప్రాయాలు ఎలా పరిణామంచెందుతూవచ్చాయో ఎం. ఆర్. అప్పారావుగారు చెప్పారు.

మూడవనాడుమాత్రమే రూ 40,000 ఖర్చుతోజరిగిన ఈసభలో పాల్గొన్నవారు కొన్నినిర్ణయాలకు, నిశ్చయాలకూ రాగలిగారు. వారు ఆమోదించిన తీర్మానాల్లో కూడా సాంస్కృతిక ప్రచారంకోసం, దేశ ప్రజల సాంస్కృతికవికాసం, ఐక్యతల కోసం, కేంద్రప్రభుత్వం తీసుకోవలసిన చర్యలగురించే ప్రస్తావించారు.

చివరిరోజున సమావేశం ముగిసిన అనంతరం, ఈవిలేఖరికలుసుకోగా, కేంద్ర సంగీత నాటకఏకాడమీ కార్యదర్శి డాక్టర్ నారాయణమీనన్ "ఈరోజే మేముకొంత ఉపయుక్తమైనచర్చలు చేశాం" అని చెప్పారు. అంటే క్రితం రెండు రోజులు చర్చలు ఎలా సందిగ్ధంగా, ముందు ఆలోచనలేకుండా ప్రారంభమయ్యాయో ఊహించవచ్చును.

అసలు ఇలాంటి "అఖిలభారత" సభ జరపాలనే ఉద్దేశంకూడా చాలా చిత్రంగా ఉద్భవించినట్లు తెలుస్తున్నది. శ్రీ అప్పారావుగారు సాంస్కృతిక వ్యవహారాల శాఖకు మంత్రికాగానే, దేశం సాంస్కృతికంగా మహత్తరమైన విధంగా అభ్యున్నతి చెందేందుకు తాము ఆంధ్ర ప్రదేశ్ మంత్రిగా ఏమి చేయాలో ఆలోచించాలని ఆయనకూ ఆయన సలహాదార్లయిన మామిడిపూడి ఆనందం, పసల సూర్యచంద్రరావు గార్లకూ కలిగింది. ఫలితం, ఈ మహాసభ జరపాలని నిర్ణయించడం. కొందరు, ఏ పదవుల్లోలేని సాంస్కృతిక పరులు, సాంస్కృతిక అభ్యున్నతి కోసం మన రాష్ట్రంలోనే చేయవలసింది చాలా ఉంది, ఒక్క సభకోసమని రూ. 40000 వెచ్చించడం ఉచితం కాదని చెప్ప సాహసిస్తే, వారికి దేశభక్తి లోపించిందనుకునో ఏమో వారి అభిప్రాయాన్ని మంత్రిగారు ఖాతరుచేయలేదు.

మహాసభసమాప్తమయ్యేముందు,తాము ఆమోదించిన తీర్మానాలను, చేసిన సిఫార్సులను, ఇతర రాష్ట్ర ప్రభుత్వాలకూ, కేంద్రప్రభుత్వానికి ఎవరు పంపించాలనే విషయమై వివాదం జరిగింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమే అధ్యక్షత నిర్వర్తించిందా లని ఎవరో చెబితే, సమావేశానికి ఏర్పాట్లు చేసేవరకు మాత్రమే మా బాధ్యత, మిగత అంతా కేంద్రానిదే భారమని మంత్రి అప్పారావుగారుచెప్పారట. పిలిస్తేవచ్చినవారమే మేము అని కేంద్రంనుంచి వచ్చినవారన్నారట. చివరికి మహాసభ చర్చలు, తీర్మానాలు అన్నింటినీ కేంద్రానికి పంపిందాలనీ, తరువాత ఏంచేసుకోవాలో, వారే నిర్ణయించుకుంటారని నిశ్చయించారట.

— —



నెల్లూరు దొడ్ల కౌసల్యమ్మ ప్రభుత్వ మహిళా కళాశాల ప్రారంభోత్సవ సందర్భంగా కలెక్టరు బంగళారోడ్డు ట్రంకు రోడ్డులో కలిసే చోట నిర్మించబడిన భారి ప్రవేశ ద్వారం. (ఫోటో: ఎతిరాజ్)



ఆంధ్రప్రదేశ్ సాంస్కృతికశాఖామంత్రి శ్రీ ఎం. ఆర్. అప్పారావు

## ఆంధ్రకూ ఎగబ్రాకింది!

హిందీ వ్యతిరేకోద్యమం ఆంధ్రకు కూడా ఎగబ్రాకింది. తిరుపతి, మదనపల్లె వగైరాచోట్ల విద్యార్థులు-పోలీస్ మధ్య ఘర్షణలు జరిగాయి. నెల్లూరు, కావలి విద్యార్థులు ప్రశాంతంగా సమ్మె, నిరసన ప్రదర్శనలుమాత్రం చేశారు.

— —

యీ తరుణం మీదే కావచ్చునని యత్నించుడు!

★★★ నూతన సంవత్సర కానుక !! అపూర్వ అవకాశము ★★★
1013 బహుమతుల గ్యారంటీ నగదు మొత్తం రూ. 4,47,535/- లు.

బారాబతి రాఫిల్ 10-వ "డ్రా" 21-2-1965 తేది.

టిక్కెట్టు చందా రూ. 1/- — 18 టిక్కెట్లు రూ. 12/-
2 (రెండు) మొదటి ప్రైజులు ఒక్కొక్కటి రూ. 1,10,000/- చొప్పున.
3 (మూడు) రెండవ ప్రైజులు ఒక్కొక్కటి రూ. 27,500/- చొప్పున.
3 (మూడు) మూడవప్రైజులు ఒక్కొక్కటి రూ. 13,750/- చొప్పున.
యివిగాక యింకనూ రూ. 5,500/- లు మొదలు కనీసము రూ. 55/- లు వరకు వివిధ తరగతుల గ్యారంటీ ప్రైజులు పొందు అవకాశములు గలవు.

ముగింపుతేది:- ప్రీ పెయిడ్ (Prepaid విలువను ముందుగా చెల్లించబడినవి.) 'డ్రా'లో చేర్చబడు అర్హతను గలిగియున్న టిక్కెట్లు 'డ్రా' తేది ముందువరకు మా డిస్ట్రిబ్యూషన్ కార్యాలయంద్వారా మాత్రమే పొందుటకు అవకాశములుగలవు.

పోస్టుద్వారా టిక్కెట్లు కావలసినవారు పేరు - విలాసము వివరముగా తెలుపు మనీయార్డరు పంపుడు.

వివరములకు:- ఆథరైజుడు డిస్ట్రిబ్యూటరు - Code No. 123.

N. V. ఆచారి - "శ్రీనివాస్ టూర్స్"

ట్రంకురోడ్డు (ఆఫీసు టౌనుహాలు దక్షిణపుగేటుసమీపం) నెల్లూరు

స్పెషల్ బెనారస్ చీరెలు

1. ధగ్గిమింపజేయు బెనారస్ చీరెలు
2. నాజూకునిచ్చు నైల్‌కాట్ చీరెలు
3. హాయిని కలిగించు హాలీవుడ్ ప్రింట్సు
4. సంతోషమునిచ్చు సింగపూరు చీరెలు
5. కమ్మదనము నిచ్చు కంచిపట్టు
6. పరవసింపజేయు పటోలా చీరెలు

ఇంకా ఎన్నో రకములు వచ్చియున్నవి - అన్ని అందెవేసిన డిజైనులు - దయచేసి ఒకసారి విచ్చేయవలసినదిగా కోరుచున్నాము.

శ్రీ సీతాలక్ష్మి హాల్

SPECIALISTS IN BENARAS SARIES

ట్రంకురోడ్డు ఫోన్ : 568 నెల్లూరు.

# నెల్లూరు ప్రభుత్వ స్త్రీల కళాశాల ప్రారంభోత్సవం

## 24 ఎకరాల ప్రశాంత తటాకతీరంలో రు. 15 లక్షల భవనాలకు శంకుస్థాపన

### దొడ్ల సుబ్బారెడ్డి ఔదార్యం, కౌసల్యమ్మ ప్రోత్సాహం - శ్రీ నీలం సంజీవరెడ్డి ప్రశంస

కేంద్రైనా కాలాకట్టిరావాలి. లేకపోతే నెల్లూరు పట్టణానికి మారుమూల వొక నిర్జన ప్రదేశంలో, దర్గామిట్టలో, నెల్లూరు చెరువు గట్టున కేవలం వొక మండలాధికారినివాస గృహంగా కలకాలంనుండి వున్న కలెక్టరు బంగళా ఆవరణంలో యింతపెద్దన ఒక స్త్రీల కళాశాల ప్రారంభమవుతుందా? సమీప భవిష్యత్తులోనే యీ నూతనభవనాలు నిర్మాణమై విద్యార్థినులు తిరుగాడుతూ కళకళలాడే విద్యాకేంద్రంగా రూపొందబోతుందా?

మనజిల్లాలో మూడవ కాలేజీగా, నెల్లూరునగరంలో రెండవ కాలేజీగా, స్త్రీలకై ప్రత్యేకంగా యేర్పడిన మొట్టమొదటి కాలేజీగా అవతరించిన శ్రీమతి




కళాశాల దాత
శ్రీమతి దొడ్ల కౌసల్యమ్మ

దొడ్ల కౌసల్యమ్మ ప్రభుత్వ స్త్రీల కళాశాలకు మొన్న 7 తేది లాంఛనంగా ప్రారంభోత్సవం గావడమేగాక, సుమారు 24 యెకరాల సువిశాలమైన కలెక్టరు బంగళా ప్రాంగణంలో యీ కాలేజీకిగాను ప్రభుత్వం త్వరలోనే 15 లక్షల వ్యయంతో నిర్మించనున్న నూతనభవనాలకు శంకుస్థాపనకూడా జరిగింది. ఈ బృహత్తర కార్యక్రమంవెనుక చరిత్ర గర్భంలోదాగివున్న నెల్లూరు స్త్రీవిద్యా వుద్యమాన్ని

స్థూలంగానైనా యిక్కడ ప్రస్తావించదగ్గ సందర్భోచితంగా వుంటుంది.

60 యేళ్ల క్రితం 1904లో మిస్ ఫ్రాన్సిస్ బెన్‌కేట్ అనే అమెరికాయువతి కృషిఫలితంగా నెల్లూరు హైస్కూలు స్థాయిలో మొట్టమొదటి బాలికల విద్యాసంస్థ ఎ. బి. యం. బాలికోన్నత పాఠశాల పేరుతో యేర్పడింది. మళ్లీ నలభై యేండ్ల తర్వాత యిరవైయేండ్లక్రితం 1944లో జాతీయోద్యమం ముమ్మరంగా వుంటున్న రోజుల్లో స్వర్గీయ పొణకా కనకమ్మగారి శతోమయ, త్యాగమయ సేవాంకితంగా నెల్లూర్లో జాతీయ విద్యాలయ మొకటి కస్తూరిదేవి విద్యాలయమనేపేర నెలకొల్పబడి మన మండలంలో స్త్రీ విద్యావుద్యమానికి స్ఫూర్తిని చేకూర్చింది.

మళ్లీ యీ 60 యేళ్ల తర్వాత నరదాత దొడ్ల సుబ్బారెడ్డిగారి సతీమణి శ్రీమతి దొడ్ల కౌసల్యమ్మ ఔదార్యంతో ఆవిర్భవిం



కళాశాలకై కేటాయింపబడి, భవనాలకు శంకుస్థాపనజరిగిన కలెక్టరుబంగళా ప్రాంగణం (ఫోటో : ఎతిరాజ్)

స్త్రీల కాలేజీకై బ్రహ్మాండమైన భవనాలకు నెలవు కాబోతున్న కలెక్టరుబంగళా ప్రాంగణమంతా సరికొత్తగా సింగారించు

వారాడు విద్యాసంస్థల యుపనిర్వాహక సోదరద్వయం పర్యవేక్షణలో - కలెక్టరు బంగళాకు ఫర్లాంగు యివతల పెట్రోలు

కొందరు మొగల్ దర్బారు అన్నారు. మరికొందరు 'గేట్ వే టు గరల్స్ కాలేజ్' అన్నారు. ఈ ప్రవేశద్వారంచూస్తే యే

## ఉన్నత సాంకేతిక విద్యాసంస్థకై శ్రీ ఎ. సి. విజ్ఞప్తి

దినదే యీ ప్రభుత్వార్ట్స్ మహిళా కళాశాల. ఈ సుదీర్ఘ చరిత్ర నేటితో సమగ్ర స్థాయి నందుకొని సార్థకత పొందిందన వచ్చు. ఇంతటి దీర్ఘమైన 60 యేండ్ల వ్యవధి పట్టిందన్నమాట నెల్లూర్లో మహిళలకు ప్రత్యేకంగా వొక కళాశాల యేర్పడడానికి. అందుకనే మొన్న లాంఛనంగా జరిగిన యీ శ్రీమతి దొడ్ల కౌసల్యమ్మ ప్రభుత్వ స్త్రీల కళాశాల ప్రారంభోత్సవం వొక ప్రముఖమైన చారిత్రక ఘట్టం అని చెప్పవలసి వుంటుంది. నెల్లూరు అభివృద్ధి చరిత్రలో వొక మైలురాయిలాంటి సంఘటన యిది. కనుకనే యీ కార్యక్రమం మొన్న 7 తేది సాయంత్రం అంత సంబరంగా, సందడిగా, శోభాయమానంగా, కనుల పండువుగా అంతటి భారీయేర్పాట్లతో జరిగింది.

కొంది. ఎంతో వేడుకగా జరిగిన ఆ యేర్పాట్లు చూడతగినవేగాని చెప్పశక్యమైనవికావు. మండలనాయకులంతా ఆ ప్రాంగణ సింగారింపు కార్యక్రమంలో తలావొక చెయ్యివేసిపూర్తి చేశారు. పచ్చగా కళకళలాడుతూ తోరణాలతో వేదిక నిర్మాణమైంది. శంకుస్థాపన శిలాఫలకాలు గండశిలలై నిల్చాయి. ఎడతెరిపి లేకుండా జీపులు, వ్యానులు, లారీలు, కారులు అక్కడికే తిరుగాడుతూవచ్చాయి. ఆ నాలుగురోజులూ యువనాయకులిద్దరూ నిర్విరామంగా పరుగులుదీశారు. జి. వ. వారుసైతం వొక్కొపనిని తీసుకొని నిర్వహించారు; ఇంకా యితర అనేక అధికార, అనధికార ప్రముఖులు చేదోడువాదోడయ్యారు. ఆనం సంజీవరెడ్డిగారి సహజ ఆడంబరాభిలాషకు ప్రతిరూపంగా

బంకు పాడలిదగ్గర వొక అందమైన భారీ ప్రవేశద్వారం నిర్మాణమైంది. దీన్ని

కాంగ్రెస్ సభలకునిర్మించే సింహద్వారమో జ్ఞాపకానికొస్తుంది. ఈ ద్వారంనుండి




ప్రస్తుతం కళాశాల జరుగుతున్న జిల్లాపరిషత్తు భవనం (ఫోటో : ఎతిరాజ్)

బంగళా ఆవరణదాక అడుగడుగునా తోరణాలు, బోర్డులు, ఆర్చీలు నిలిపారు. మహిళా కళాశాలగనుక, మహిళలకు ప్రత్యేకంగా ఆహ్వానాలుపంపబడ్డాయిగనుక, వారుకూడా అపూర్వమైనరీతిగా విశేష సంఖ్యలో వచ్చారు. నగరంలోని బాలికల పాఠశాలల విద్యార్థినులందరినీ అక్కడ సమావేశపరిచారు డి. ఇ. వో. గారు. క్రమశిక్షణతో వరుసలుదీరి నిల్చారు- పూవులతో, సౌరభపరిమళాలతో. యిలా.

—రెండవ 12 వ పేజీలో



కళాశాలరూపంలో తన అర్ధాంగి కీర్తిని చిరస్థాయిచేసిన నరదాత శ్రీ దొడ్ల సుబ్బారెడ్డి


# మాలసైడ్ 50%

★ ★ ★

## ఉత్తమమైన, విశేషగుణయుక్తమైన, నిరపాయకరమైన క్రిమిసంహారకమందు

**మాలసైడ్ 50%**
(మలాథియాన్ 50%)

క్రిమి సంహారకమందును తయారుచేసి అందమైన టిన్నులలోవుంచి అమ్మకానికి ప్రవేశపెట్టినామని తెలియజేయుటకు ఎంతో సంతసిస్తున్నాము.

**మాలసైడ్ 50%**

ఆపిల్, నిమ్మ, ద్రాక్ష, మామిడి వగైరా 40 రకాలకు పైగావున్న పండ్లతోటలను; మిర్చి, కాలిఫ్లవర్, వంగ, బెండ, వుర్లగడ్డ, గెనుసుగడ్డ, టొమేటో; జొన్న వగైరా 50 రకాల కూరగాయలు, పైర్లను ఆశించు తెగుళ్ళు, కీటకాలనుండి పూర్తి రక్షణ కల్గించును.

**మాలసైడ్ 50%**

నిరపాయకరమైనది; దీనిని నిర్భయంగా వుపయోగించవచ్చును. పండ్లు, కాయలు వగైరాల కోతకు ఒకటినుండి మూడురోజులు ముందుకూడా చల్లవచ్చును. దీనివల్ల ఎలాంటి ప్రమాదమూ వుండదు.

**ఎండ్రిన్ 20%**

మాఎండ్రిన్ 20% యిప్పటికే రైతాంగం ఆదరణను పొందినదని తెలుపుటకు సంతోషిస్తున్నాము. ఈ సంవత్సరం ఆంధ్ర ప్రభుత్వానికి రేటు కాంట్రాక్టుపద్ధతిపై మా ఎండ్రిన్ 20% ను సరఫరా చేశాము.

మా వస్తువులన్నీ "నాగలి" గుర్తును కలిగివుంటాయి.

ఇతర వివరాలకు, వ్యాపార లావాదేవీలకు మా సోల్ సెల్లింగ్ ఏజంట్లయిన **"ఆంధ్ర బోన్‌మిల్లు అండ్ గ్లూ మ్యాన్యుఫ్యాక్చరింగ్ కంపెనీ" నెల్లూరు—2.** వారిని సంప్రతించండి.

## ప్లాంట్ ప్రొటెక్షన్ ప్రాడక్ట్సు (ప్ర) లిమిటెడ్—నెల్లూరు 2

